విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ఆదివారం 22 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00


## కొండగట్టు ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్...




**మన వార్త** ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న కొండగట్టు అభివృద్ధి పనులు ఎట్టకేలకు పట్టాలెక్కనున్నాయి. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే కొండగట్టు అభివృద్ధి పనులపై ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు మరిన్ని మార్పులు చేసి కొత్త ప్లాన్ అమలుకు చర్యలు చేపట్టింది. దీంతో స్థానిక ఎండోమెంట్ ఆఫీసర్లు ఆలయ అభివృద్ధికి సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు అందజేశారు.రూ. 230 కోట్లతో మాస్టర్ ప్లాన్.కొండగట్టు ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉండడంతో మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆలయ ఈవో, ప్రధాన అర్చకుడు, స్థపతి, ఎండోమెంట్ ఇంజినీరింగ్ ఆఫీసర్లు మొత్తం 8 మందితో కలిసి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు రూ. 230 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టేలా మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఇందులో భాగంగా స్వామి వారి ఆలయ పునర్నిర్మాణంతో పాటు విమానగోపురానికి రూ. 50 కోట్లు, స్వామి వారి నూతన ప్రాకారం, గుడి నాలుగు వైపులా రాజగోపురాలకు రూ. 12 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేశారు.అలాగే భక్తుల సౌకర్యార్థం 100 గదుల నిర్మాణానికి రూ. 40 కోట్లు, 50 వీఐపీ రూమ్స్ నిర్మాణానికి రూ. 50 కోట్లు, దీక్ష విరమణ మండప నిర్మాణం, మెట్ల దారి అభివృద్ధి, ఆలయానికి నీటి సరఫరా, అర్చకుల వసతి గృహాలకు రూ. 5 కోట్ల చొప్పున, ప్రత్యేక దర్శనం క్యూ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ. 3 కోట్లతో మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. వీటితో పాటు మరో 27 రకాల పనులు చేప్టటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అభివృద్ధి పనుల నివేదికను ఈ నెల 13న స్టేట్ ఎండోమెంట్ ఆఫీసర్లకు అందజేశారు. ఎండోమెంట్ కమిషనర్ అప్రూవల్ అయిన తర్వాత ప్రభుత్వం నుంచి బడ్జెట్ మంజూరు కాగానే టెండర్ల ద్వారా పనులు మొదలుకానున్నాయి.హామీలకే పరిమితమైన గత సర్కార్...రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన కొండగట్టుకు ఏటా సుమారు రూ. 20 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. కొండగట్టు అభివృద్ధికి రూ. 100 కోట్లు మంజూరు చేస్తామని గత ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించారు. కానీ నిధులు మంజూరు కాకపోవడం, అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో అంజన్న పెద్ద జయంతి, చిన్న జయంతి వేడుకల్లో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భక్తుల, మాలధారుల ఇబ్బందులను తొలగించే ఉద్దేశంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గతంలో ఇచ్చిన హామీ మేరకు కొండగట్టు మాస్టర్ ప్లాన్ అమలు చర్యలు చేపట్టారు. సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న పనులకు ఎట్టకేలకు మోక్షం కలుగుతుండడంతో భక్తులు, మాలదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రణాళిక సిద్ధం చేశాం ఈవో కొండగట్టు...కొండగట్టు అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం. అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఎండోమెంట్ కమిషనర్‌కు అందజేశాం. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

## రైస్‌మిల్లుల మాయాజాలం...



**మన వార్త** ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ ధాన్యంలో రైస్‌మిల్లుల యజమానులు భారీగా అవినీతికి పాల్పడ్డారు.కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యాన్ని ప్రైవేట్‌కు అమ్ముకున్నట్టు తేలింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేటలోని శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ రైస్‌మిల్లుపై సివిల్ సప్లయీస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. మిల్లులో నిల్వ ఉన్న సీఎంఆర్‌ను లెక్కించగా భారీ ఎత్తున బస్తాలు మాయమైనట్టు తేలింది. ఈ సందర్భంగా సివిల్ సప్లయీస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకాధికారి ఎల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బాలాజీ మిల్లుకు 2021-22, 2022-23 సంవత్సరాలకు మొత్తంగా 6,339 టన్నుల ధాన్యాన్ని సీఎంఆర్‌కు కేటాయించగా, దీనికిగాను 4,310 టన్నుల బియ్యాన్ని తిరిగి మిల్లు యజమాని ఇవ్వాల్సి ఉండగా, కేవలం 1,889 టన్నుల బియ్యాన్ని మాత్రమే ఇచ్చినట్టు తెలిపారు.మిగతా 3,521 టన్నుల ధాన్యం మిల్లులో ఉండాల్సి ఉండగా, కేవలం 205 టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ ఉన్నట్టు గుర్తించినట్టు చెప్పారు. మిగతా ధాన్యం మిల్లు యజమాని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకు న్నట్టు తేలిందని అన్నారు. కనపడని ధాన్యం విలువ సుమారు రూ.7.50 కోట్లు ఉంటుందని చెప్పారు. ధాన్యం లేనిపక్షంలో డబ్బు చెల్లించేందుకైనా ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అయినప్పటికీ మిల్లుల యజమానులు స్పందించకపోవడంతో తనిఖీలు చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు. మిల్లు యజమాని రవీందర్‌రెడ్డిపై క్రిమినల్ కేసులకు సిఫారసు చేయనున్నట్టు తెలిపారు.



మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన ఎన్నారై బృందం




మన వార్త గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రం ప్రభుత్వం జీవో విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్?ఎన్నారై సెల్?కృతజ్ఞతలు తెలిపింది. సెక్రటేరియెట్?లో సీఎం రేవంత్?ను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్?తో కలిసి టీపీసీసీ ఎన్నారై సెల్, గల్ఫ్ జేఏసీ బృందం సన్మానించింది. ఇందుకు సహకరించిన మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్?బీఎం వినోద్ కుమార్, గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్?రెడ్డి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, తోట ధర్మేందర్, గల్ఫ్ జేఏసీ నాయకులు గుగ్గిల్ల రవిగౌడ్, మచ్చ మల్లికార్జున్, దువాస రామకృష్ణ, కాటిపెల్లి శ్రీనివాస్?రెడ్డి, షేర్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

## రేపటి నుంచే మూసీ నది ప్రక్షాళన పనులు షురూ



**మన వార్త** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల్లో ఒకటైన మూసీ నది ప్రక్షాళన పనులు రేపటి నుంచే షురూ కానున్నాయి. శనివారం మలక్?పేట నియోజకవర్గంలోని పిల్లి గుడిసెలలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసీ సుందరీకరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. ఆదివారం నుంచి మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించనున్నట్లుగా వెల్లడించారు. మూసీ ప్రాంతాన్ని పర్యాటక , పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. మూసీ పరివాహక ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు.మూసీ ప్రక్షాళన, పునః నిర్మాణాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. 55కిలో మీటర్ల మేరకు మూసీ అభివృద్ధి పనులు సాగుతాయన్నారు. కాగా మూసీ నది పరివాహకంలోని ఆక్రమణల తొలగింపు బాధ్యతలను హైడ్రాకు అప్పగించారు. మొదటి విడతగా నది గర్భంలోని ఆక్రమణలను తొలగించనున్నారు. సుమారు 12 వేల ఆక్రమణలున్నట్లు ఇప్పటిదాకా అధికారికంగా గుర్తించారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**మన వార్త** డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఇవాళ మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్ మండలంలోని పిల్లి గుడిసెలులో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించి, పెండింగ్ పనుల గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంచల్‌గూడలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీని మంత్రి పొన్నం పరిశీలించారు. మంత్రితో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తదితర ఉన్నతాధికారులు ఉన్నారు. కాగా, రేవంత్ సర్కార్ త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు విధివిధానాలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఆ దిశగానే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీమ్‌కు అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రజా పాలనలో ఇంటి కోసం దాదాపు 82 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అర్బన్ పరిధిలో 23.5 లక్షలు, రూరల్‌లో 58.5 లక్షల మంది

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



**గజ్వేల్ సెప్టెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్,పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు గాడి పల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారిని స్మరిస్తూ వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ సమాజం కొండా లక్ష్మణ్ బాపూజీని మరువదు అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శి నాగరాజు నేత, పద్మశాలి సంఘం నాయకులు గాడి పల్లి శ్రీనివాస్ .గాడిపల్లి బలరాం, గుండు లక్ష్మణ్ , మల్లేశం ,శివకుమార్, సబ్బని నరేష్ . కృష్ణ. మెరుగు శ్రీనివాస్, చెర్ల నర్సింలు,కాంగ్రెస్ నాయకులు అస్గర్, రఘుపతి, పద్మశాలి సంఘం సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమీషనర్



**జహీరాబాద్, సెప్టెంబర్ 21 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి పట్టణంలోని పలు వార్డులలో తిరుగుతూ పారిశుధ్య పనులను పరిశీలించారు. వర్షాకాలం సందర్భంగా ప్రజలు అంటురోగాలకు గురి అయ్యే అవకాశాలు ఉంటాయని, పట్టణంలోని అన్ని వార్డులలో కార్మికులు చిత్తశుద్ధితో పని చేసి, రోడ్లలో, మురికి కాలువలలో చెత్త లేకుండా చూడాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త సేకరణ ఆటోలు వచ్చినప్పుడు, సహకరించి ఇంటి చెత్తను చెత్త బండి లో వేయాలని, రోడ్లపై వేయకూడదని కోరారు.

## కరీంనగర్ రహదారి వెంకట్రావు పల్లి గ్రామం చివర రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



**-దుమ్ము ధూళితో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు.....**

**బోయిన్పల్లి సెప్టెంబర్ 21 ( మన వార్త ప్రతినిధి జయరపు శ్రీధర్)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కొదురుపాక నుంచి కరీంనగర్ కు వెళ్లే రహదారి వెంకట్రావుపల్లి గ్రామ చివరన రోడ్డు మరమ్మత్తులు మధ్యలోనే వదిలేసి కాంట్రాక్టర్ డాంబర్ రోడ్డు తో మరమ్మత్తులు చేపట్టి ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి. ఎందుకంటే ఈ రోడ్డు వెంబడి నిత్యం వేల భారీ వాహనాలు వెళ్లడం వల్ల మధ్యలో రోడ్డు మరమ్మత్తులు విడిచి పెట్టడం వలన నిత్య %శీ% రోడ్డు వెంబడి ద్విచక్ర వాహనదారులు వెళ్లడం వల్ల దుమ్ము ధూళి వ్యాపించడం వల్ల కండ్లకు ఇబ్బంది కలుగుతున్నాయి. ద్విచక్ర వాహనదాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదిగిన మరమ్మత్తులు చేపట్టాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వానికి పత్రిక ముఖంగావిజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ సిగ్నల్స్ ట్రాఫిక్ నియమాలు కలిగి ఉండాలి



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుండే వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమలపై, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఇ రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ శనివారం రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేజ్ -2 అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై ట్రాఫిక్ రూల్స్ సిగ్నల్స్ సైన్ బోర్డ్స్ వాహనాల చట్టాలు రోడ్ భద్రత నియమాల ఆవాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూవిద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుండే వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమలపై, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండలానే ఉద్దేశ్యంతో గత సంవత్సరం జిల్లాలో అని పాటశాలల్లో కళాశాలలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేరుతో అవగాహన కల్పించమని రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేజ్ -2 పేరుతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, వాహనాల చట్టాలు,రోడ్ భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉంటే రానున్న రోజుల్లో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ ఉంటాయని,ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు, అదే విదంగా విద్యార్థులు రోడ్డుపై జరిగే ప్రమాదాలను తల్లి దండ్రులకి, ప్రజలకు తెలియచేసి వారి లో చైతన్యం పర్చి ప్రతి వ్యక్తి రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించే విదంగా మరియు నియమ నిబంధనలు పాటించే విదంగా తయారుచేయాలన్నారు ఎస్పీ వెంట టౌన్ సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఎన్జీవో ఒర్గూ, పాటశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాది స్ఫూర్తి ప్రదాత పూజ్య కొండా లక్ష్మణ్ బాపూజీ



**-మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**

**-మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**

**గజ్వేల్ సెప్టెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** మూడు తరాల ఉద్యమకారుడు , తలంగాణవాది , స్ఫూర్తి ప్రదాత పూజ్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రాజారాంతో కలిసి వారు విగ్రహానికి నివాళులర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. క్విట్ ఇండియా పోరాటం, ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమం తదితర వాటిలో తనదైన పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. నిజాం వ్యతిరేక, తొలి, మలి దశ ఉద్యమాల్లో బాపూజీ పోరాటం స్ఫూర్తి దాయకమని అన్నారు. అతి సామాన్య కుటుంబం నుండి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం బాపూజీదని , వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడని వారు కొనియాడారు. నాటి ఉద్యమ కారులకు అండగా న్యాయ సహాయం అందించారని, మలిదశ పోరాటానికి వేదికగా తన ఇల్లు జలదృశ్యాన్ని మలిచిన దీశాలని స్పష్టం చేశారు. అలాగే మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించగా , ఆలాగే అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలచి బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా సర్వస్వం ధారబోసినట్లు చెప్పారు. తన జీవిత కాలం పేదల కోసమే తపించగా, ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజారాం పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు శ్రీనివాస్, బలరాం, సత్యనారాయణ, అజ్గర్, నేత నాగరాజు, ప్రేమ్ కుమార్, గుండు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన లక్ష్మమ్మ ఎంక్లేవ్ ఓనర్స్ అసోసియేషన్..



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలో లక్ష్మమ్మ ఎంక్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో కలిసి గత పది సంవత్సరాలుగా సరియైన రోడ్లు నీటి కనెక్షన్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బంది అవుతుందని.రోడ్లు ప్రమాదకరంగా మారాయని ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. తక్షణమే స్పందించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి త్వరలోనే కాలనీలలో పర్యటించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని.మడమ తిప్పని ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి.నందీశ్వర్.గోపాల్.దీపు.మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీ 11వ వార్డు లో పోషణ అభియాన్ మాసోత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 21 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్బన్ కొత్తగూడెం మున్సిపాలిటీ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు 11వ వార్డులోని చిటిరామారం తండా అంగన్వాడి వన్ టు సెంటర్లో ఏర్పాటుచేసిన పోషణ అభియాన్ లో అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి,11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పోషణ మాసంలో భాగ ంగా ఆరోగ్యలక్ష్మి గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడీ అందించే పౌష్టిక ఆహారం తిని బిడ్డ ఆరోగ్యంగా పుట్టేలా చూడాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలను బరువు తీసినప్పుడు వాళ్లు ఎత్తుకు తగ్గ బరువు లేకపోయినా బరువుకు తగ్గ ఎత్తి లేకపోయినా పిల్లలు శ్యామ్, మ్యామ్ లోకి వస్తారు కాబట్టి గర్భిణీగా ఉన్నప్పుడు అంగన్వాడి సెంటర్లో ఒక పూట సంపూర్ణ భోజనం గ్రుడ్డు, పాలు, కూరగాయలతో, భోజనం తల్లి బిడ్డల ఆరోగ్యంగా ఉండేటట్టు చూసుకోవాలని అన్నారు గర్భిణీ బాలింత తల్లి బిడ్డల తల్లులకు వాళ్లకు వచ్చే అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పౌష్టికాహారం దాని లోపం వల్ల జరిగే నష్టాలను మహిళలను వివరించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే రక్తహీనత ఇతర సమస్యల నుండి తల్లి బిడ్డలు మహిళలకు వివరించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన రక్షణ పొంది పరిణితి పొందుతారని వారు అన్నారు. ఏ ఆహారం పదార్థాలు వీటి ద్వారా ప్రోటీన్లు దొరుకుతాయో ఆకుకూరల ద్వారా ప్రోటీన్లు దొరుకుతాయి చిరుధాన్యాల ద్వారా పోషకాలు పొందుతారు వాటిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తులసి బాయ్, ఆయాలు మీనా, కళ్యాణి, తల్లి బిడ్డలు, గర్భిణీలు, బాలింతలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు తిండి పెట్టడం లేదని పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు ...



**శంకరపట్నం,సెప్టెంబర్ 21(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కొడుకు తిండి పెట్టడం లేదని వృద్ధ దంపతులు పోలీసులను ఆశ్రయించారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి ఎల్లయ్య (70) పూలమ్మ (66 )దంపతులకు కుమారుడు శ్రీనివాస్ తో పాటు ఇద్దరు కూతుర్లున్నారు.వీరి ముగ్గురికి వివాహాలు చేశారు. గ్రామంలో వ్యవసాయ కూలి పనులు చేస్తూ,కొడుకును ఇద్దరు కూతుర్లను సాదారు.ఇటీవల వయస్సు పైబడడంతో వీరిద్దరూ ఆసుపత్రిలో మందుల కోసం తిండి కోసం కొడుకు కోడలుపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. దీంతో కొడుకు తిండి పెట్టాలని పెద్ద మనుషులను ఆశ్రయించారు.ఆరు నెలల క్రితం పెద్దమనుషులు ఎల్లయ్య పూలమ్మ దంపతులకు ప్రతినెల 1000 రూపాయలు ఇవ్వాలని సూచించారు. ఇదంతా పెద్దమనుషుల సమక్షంలో నోటరీలో లిఖితపూర్వకంగా అగ్రిమెంట్ రాసుకున్నారు.ఇద్దరు కూతుర్లను పిలిపించి నోటరీ సమక్షంలో కొడుకుకు ఎల్లయ్యకు ఉన్న 22 గుంటల వ్యవసాయ భూమితో పాటు ఇల్లు శ్రీనివాస్ కి దక్కుతుందని ఒప్పందం రాసుకున్నారు.ఎల్లయ్య చేసిన అప్పులు శ్రీనివాస్ చెల్లించాలని తీర్మానించారు.కాగా ఆరు మాసాలు గడిచిన కొడుకు కోడలు తిండి పెట్టడం లేదని శనివారం కేశవపట్నం పోలీసులను ఆశ్రయించారు. తమకు కొడుకు కోడలు తిండి పెట్టడం లేదని పోలీసుల ముందు వాపోయారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో బోనస్‌తో ఆనందం



**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత సంవత్సరం వచ్చిన లాభాల నుండి పర్మినెంట్ కార్మికులకు 33% బోనస్సు తోపాటు కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి 5000/- చొప్పున చెల్లించడానికి ప్రభుత్వం, యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటియుసి చొరవతో నిర్ణయించడాన్ని కాంట్రాక్ట్ కార్మికులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. శనివారం నాడు కార్పొరేట్ లో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్ కృష్టాఫర్ తో కలిసి మిఠాయిలు పంచుకొని సంబరాలనుచేసుకున్నారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్, సివిల్ డిపార్ట్మెంట్, రైటర్ బస్తి, నర్స్ క్వార్టర్స్ తదితర పని ప్రదేశాలలో సింగరేణి లాభాల వాటా నుండి కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లింపు నిర్ణయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత ప్రభుత్వాలు లాభాల వాటా కింద ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని విమర్శించారు.గతంలో కూడా వేలకోట్ల రూపాయలు సింగరేణికి లాభాలు వచ్చినప్పటికీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పెడచెవిన పెట్టారని దీని మూలంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో ఆవేదన చెందారని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కృషితో ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరూ హర్షి స్తున్నట్లుగా తెలిపారు. భవిష్యత్తులో వేతనాలు పెంచుకోవడానికి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గం ఏర్పడిందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఏఐటియుసి ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో హక్కుల సాధనకు ఐక్యంగా కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రమేష్, కే నరసింహ, వినోద, లక్ష్మి, శంకర్, అనసూయ, గణేష్, విక్రం, జల్ పాష రామకృష్ణ, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యకు పరిష్కారం చూపండి...



**కల్వకుర్తి, సెప్టెంబర్ 21(మన వార్త ప్రతినిధి )** కల్వకుర్తి నియోజకవర్గం తాండ్ర గ్రామంలో విచ్చలవిడిగా నడుస్తున్న గుడుంబా దందా.దాడులు చేస్తున్న కల్వకుర్తి ఆప్కారి శాఖ.గుడుంబా దందాకు అడ్డు కట్ట వేస్తున్న ఆప్కారి శాఖ.ఇంతవరకు బాగానే ఉన్నా తాండ్ర గ్రామంలో ఎవరు గుడుంబా అమ్మిన వాళ్లకు షూరిటీగా తాండ్ర గ్రామ నివాసులు సాయిబాబా,మల్లేష్ లను కల్వకుర్తి ఎక్సేంజ్ శాఖఅధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఇట్టి విషయం మీడియా దృష్టికి తేవడం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా మల్లేష్ లు మాట్లాడుతూ తాండ్ర మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య మన ఊరి సర్వయ్య కు షూరిటీ ఇవ్వండి అని చెప్పడం ద్వారా అతనికి షూరిటీ ఇవ్వడం జరిగిందని, అప్పటినుండి కల్వకుర్తి ఆప్కారి అధికారులు తాండ్ర గ్రామంలో ఎవరు గుడుంబా అమ్మి పట్టుబడితే పాత షూరిటీ కాగితం తిరిగి ఇవ్వకుండా వారి దగ్గర ఉంచుకొని గుడుంబా అమ్మిన వారికి షూరిటీగా మా ఇద్దరి పేర్లు షూరిటీ కింద రాస్తున్నారని దీనివల్ల నానా ఇబ్బందులకుగురవుతున్నామని తాము వ్యవసాయం చేసి బతుకుతున్నానని మల్లేష్ మీడియాకు చెప్పారు. ఉప్పరి పని చేసుకుంటూ బతుకుతుంటే తన బతికే భారంగా కల్వకుర్తి ఆప్కారి శాఖ చేస్తుందని గుడుంబా ఏ రోజు తాగలేదని ఏ రోజు అమ్మలేదని అయినా కోర్టుకు రావాలని కల్వకుర్తి ఆప్కారి శాఖ అధికారులు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని సాయిబాబు మీడియాకు తెలిపారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో ఎంక్వేరి చేసి తమ ఇచ్చిన షూరిటీ కాగితం తమకు ఇప్పించాలని వారు అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహ సేవా ఫౌండేషన్




**కమలాపూర్ సెప్టెంబర్ 21(మనవార్త ప్రతినిధి)** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కానిపర్తి గ్రామంలో దాసరి బిక్షపతి ముత్తయ్య వయసు 45 సంవత్సరాలు కులము మాల మృతి చెందాడు. అతని కుటుంబానికి స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అతని ఇద్దరు కుమార్తెల పేరుపై 10000 రూపాయలు సమృద్ధి యోజనా పథకంలో డిపాజిట్ చేశారు. అనంతరం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతలు వ్యవహరించిన వారు స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి 2000 రూపాయలు, స్నేహసేవా ఫౌండేషన్ వర్కింగ్ అధ్యక్షులు జనగాని సుమన్ గౌడ్ . 2000 రూపాయలు,ప్రధాన సలహాదారులు మాటూరి రమణాచారి. 1000 రూపాయలు, ఫౌండేషన్ అధ్యక్షులు పాగాల నరేందర్ రెడ్డి 1500 రూపాయలు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు తొగరి హనుమయ్య .2500 రూపాయలు, ప్రసాద్ దుబాయ్ %=ం%. 2500 రూపాయలు,సంయుక్త కార్యదర్శులు జనగాని కుమారస్వామి దుకాణం %=ం%. 1000 రూపాయలు, ఉపాధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారాణి 500 రూపాయలు, తొగరి అశోక్ %=ం%. 500 రూపాయలు, సన్నపు రాంబాబు 500 రూపాయలు, సన్నపు, సూరయ్య మెడికల్ %=ం%. 500 రూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులు కోడిగుటి చేరాలు, జనగాని రమేష్, పెండెం ఉమారాణి, సన్నపు పద్మ , మీడియా కో ఆర్డి నెటర్ కతేర్ల క్రాంతి కుమార్ ప్రచారకార్యదర్శులు జనగాని అశోక్, బాడీ ఫ్రీజర్ కో ఆర్డి నెటర్ యాలాల ఎల్లస్వామి, సన్నపు కళావతి, తొగరి రేఖ, సన్నపు రాజయ్య, సన్నపు సురేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**వేములవాడ, సెప్టెంబర్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదరాబాద్ గాంధీభవన్ లో అయన బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, కొండ లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు, ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ హ్యాండ్లుం టెక్నాలజీ కి తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టీ ఘన నివాళి అర్పించారని పేర్కొన్నారు.

## గోవులను పరిరక్షిద్దాం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):** గోశాలను శుభ్రం చేయించిన మున్సిపల్ అధికారులు. గోవులను పరిరక్షిద్దామని మున్సిపాలిటీ హెల్త్ అసిస్టెంట్ మహేష్, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ లు అన్నారు. శనివారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగావ్యాపార వర్గాలతో కలిసి స్థానిక గోశాలలో శుభ్రం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని, దోమలు రాకుండా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. గోవులను రోడ్డు లపై వదిలిపెడుతున్నారు,వాటివలన వాహనదారులు,ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ఆవులను వదిలేస్తే గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,నందయ్య, వెంకటేష్, వీరాస్వామి, మున్సిపల్ సిబ్బందిలతో పాటు వ్యాపారస్తులు పలువురు పాల్గొన్నారు.

## సీఎం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు



**గజ్వేల్ సెప్టెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు కృషి చేస్తుండగా, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి సూచించిన వివిధ ప్రతిపాదనలకు సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు పిఆర్టియు జిల్లా శాఖ అధ్యక్షులు శశిధర శర్మ పేర్కొన్నారు. శనివారం వర్గల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వారిని ఘనంగా సత్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కార్ చర్యలు తీసుకుంటుండగా, ఉచిత విద్యుత్ నిర్ణయంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఖాళీ పోస్టుల భర్తీపై ప్రభుత్వం దృష్టి సారించగా, ఏళ్ల తరబడిగా పెండింగ్ లో ఉన్న బదిలీల సమస్యను పరిష్కరించుకున్నట్లు తెలిపారు. గ్రామీణ విద్య బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పిఆర్టియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుండగా, పేద విద్యార్థుల అభ్యున్నతి సామాజిక బాధ్యతగా గుర్తించి పిఆర్టియు వారిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాధ్యతతో వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించగా, అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, గజ్వేల్ శాఖ అధ్యక్షులు వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి నీతులు చెబుతున్న మాజీ మంత్రి హరీష్ రావు



**-ఎమ్మెల్యేల బృందంతో మల్లన్న సాగర్ సందర్శనకు వెళ్లడం సిగ్గుచేటు**
**– గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ సెప్టెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించగా, కాళేశ్వరం అవినీతి సొమ్ముతో రైతులను మాజీ మంత్రి హరీష్ రావు రెచ్చగొడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. శనివారం ఆయన గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోగా, అన్నారం బ్యారేజీలో బుంగలు పడిన విషయాన్ని పక్కదారి పట్టించడానికి ఎమ్మెల్యేల బృందంతో మల్లన్న సాగర్ ప్రాంతాన్ని మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించినట్లు విమర్శించారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కమిషన్ దర్యాప్తు జరుగుతు%శీ%డగా, ప్రజలను ఈ అంశంపై పక్కదారి పట్టించడానికే వెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా ముంపు గ్రామాలను నిండా ముంచిన బిఆర్ఎస్ సర్కార్, అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు ఎన్నో హామీలను ఇచ్చి నిర్వాసితులను ఆగం చేసినట్లు గుర్తు చేశారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం భూకంప జోన్ లో నిర్మించడాన్ని కేంద్ర సంస్థ హెచ్చరించినప్పటికీ పట్టించుకోలేదని, మంది మార్బలంతో వెళ్లిన హరీష్ రావు బృందం తుక్కాపూర్ గ్రామస్తుల నిరసనకు జవాబు చెప్పలేక పోలీసుల సహకారంతో అక్కడి నుండి తప్పించుకున్నట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిన కేసీఆర్ సర్కార్ చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర భారం పడుతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీతో పాటు రైతులకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయడంతో వారు జీర్ణించుకోలేకపోతుండగా, ఆ పార్టీ నేతలు కాలుకు బలపం కట్టిన పిల్లిలా తిరుగుతున్నట్లు వివరించారు.

## చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం ఎంఈఓ ఉదయ్ భాస్కర్



**గజ్వేల్ సెప్టెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లైబ్రరీ పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలలో స్టడీ మెటీరియల్స్ బుక్స్ అందజేయడం అభినందనీయమని, వారు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని, అన్నారు , విద్యార్థినీ విద్యార్థులు, చిన్ననాటి నుండే క్రమశిక్షణతో విద్యను నేర్చుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణ, నరసింహారెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దామ్ ఎంక్లేవ్ ముంపు సమస్య పరిష్కారం కోసం మర్రి రాజశేఖర్ రెడ్డి..




**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ సర్కిల్ లోని మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలో మడికట్ల బస్తి. శ్రీ దామ్ ఎంక్లేవ్ వరద ముంపు సమస్య ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేస్తున్న ముంపు సమస్య పరిష్కారం కోసం ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హకీంపేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ నరేందర్ వర్మ తో కలిసి. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బల్దియా ఇంజనీరింగ్ విభాగం అధికారులు.మరియు స్థానిక ప్రజలను పరస్పరం సమన్వయ పరుస్తూ. అవసరమైన చోట తన సలహాలు సూచనలు ఇస్తూ ఎమ్మెల్యే సమస్య పరిష్కారం కోసం ఎయిర్ ఫోర్స్ కాంపౌండ్ లోపల కొన్ని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని. ఎయిర్ ఫోర్స్ లోపాల నుండి వర్షపు నీరు పైప్ లైన్ కాంపౌండ్ అవతలికి వదిలితే అక్కడినుండి ఒకటి పాయింట్ 1.5 మీటర్ వెడల్పు డ్రైన్ నిర్మించుకుంటే సమస్య పరిష్కారంఅవుతుందని.ఎయిర్ ఫోర్స్ అధికారులకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సూచించారు వారు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఈ.ఈ. శ్రీ కాంతి. ఏ. ఈ. రవళి. బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్. శోభన్ బాబు.ప్రశాంత్ రెడ్డి.మహేష్. స్థానికులు కపిల్ రావు.సందీప్.తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంకటయ్య గుప్త ఏకగ్రీవం



**గజ్వేల్ సెప్టెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** వర్గల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బ్రహ్మ%శీ%డ్లపల్లి వెంకటయ్య గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వర్గల్ లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ నేతలు హరినాథ్ గుప్త, రంగయ్య గుప్త హాజరయ్యారు. అయితే మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వెంకటయ్యను ప్రతిపాదిస్తూ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు మహాసభ ప్రతినిధులు హరినాథ్ గుప్త, రంగయ్య గుప్తలు ఆయనను అభినందిస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా త్వరలోనే ప్రమాణ స్వీకార మహోత్సవం ఉంటుందని అధ్యక్షునిగా ఎన్నికైన వెంకటయ్య గుప్త స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి మూడోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉండగా, సంఘ ప్రతిష్ట, బలోపేతం దిశగా తన వంతు కృషి చేస్తానని వివరించారు.

## సిపిఎం తోనే ప్రజా సమస్యలు పరిష్కారం...




**– సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి.**
**–అట్టహాసంగా ప్రారంభమైన సిపిఎం శాఖ మహాసభలు.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరు ఎర్ర జెండా బాట లో నడవాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మి లుకూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు.జమ్మికుంట పట్టణంలోని స్థానిక హమాలి శాఖ మహాసభ కొండ క్రాంతి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం పాలక వర్గ పార్టీలు సమస్యల వైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు.ఎర్రజెండా పార్టీ మాత్రమే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజల పట్ల నిలబడుతుందని తెలిపారు. సిపిఎం పార్టీ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన ముందు ప్రజల పక్షాన నిలబడుతుందని వివరించారు.ఈ దేశంలో విద్యార్థులు యువకులు మహిళలు రైతులు కార్మికులు కష్టజీవుల పక్షాన న్యాయం కోసం నిలబడుతుందని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలన్నారు.సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, ఈ మహాసభలు గ్రామం ,వార్డు, స్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్రం, జాతీయ,స్థాయిలో జరుగుతాయని గత మూడు సంవత్సరాలుగా పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు పోవడం కోసం అనేక చర్చలు ఈ మహాసభలో జరుగుతాయని భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం చర్చలు జరుగుతాయని తెలిపారు.మహాసభల లో నూతన శాఖ కార్యదర్శిగా కొండ్ర క్రాంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, మండల నాయకులు ముద్ద మల్ల కుమార్, రావుల ఓదెలు, శాఖ సభ్యులు సమ్మయ్య, రాజు, శంకర్, ఖలీల్ పాషా, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి నరేందర్ రెడ్డికి మద్దతుగా విఎన్ఆర్ యూత్ ఫోర్స్ నాయకుల ఆద్వర్యంలో శనివారం పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వారికి ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని లక్షలాది మంది పట్టభద్రుల ఆకాంక్షలు నెరవేర్చడానికి వి నరేందర్ రెడ్డి ముందుకు వస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డిఏ, ప్రైవేట్ ఉద్యోగులకు పన్నెండు నెలల వేతనం, రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు, ఇతర సమస్యలపై శాసన మండలిలో పోరాడే శక్తి అన్న నాయకుడని తెలిపారు. విద్యా రంగం పటిష్టత, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అహర్నిశలు కృషి చేసే సత్తా ఉన్నా వ్యక్తి అని కొనియాడారు. ఆలాంటి యువ నాయకుడికి మన అందరం మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంత పట్ట భద్రులు అంతా ఒక తాటిపైకి వచ్చి భారీ మెజార్టితో గెలిపించుకోవాలని, ఇందుకోసం పట్టభద్రులు అందరు ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విఎన్ ఆర్ యూత్ ఫోర్స్ నాయకులు.

## టిఎస్ ఆర్టీసీ బస్సు పునః ప్రారంభం



**చందుర్తి మండలం . సెప్టెంబర్ :21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**చందుర్తి మండలం లోని కిష్టంపేట గ్రామం లో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా, కిష్టంపేట రోడ్డు గుంతలుగా మారాడంతో బస్సు రాకపోకలు నిలిచిపోయాయి. టిఎస్ ఆర్టీసీ బస్సు కిష్టంపేట గ్రామం నక్కపల్లి నుండి రామారావ్ పల్లి వయా సనుగుల వెళ్లాల్సి ఉండగ . గత కొన్ని రోజులుగా కేవలం బస్టాండ్ సమీపం నుండి తిరిగి వేములవాడ వెళ్ళాలిన పరిస్థితి నెలకొంది . కిష్టంపేట గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కిష్టంపేట గ్రామ కార్యదర్శి పర్శరాములు గుంతలు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ గ్రామ పంచాయతీ సిబ్బందితో గుంతలు పుడ్పించి ఇబ్బందులు తొలగించారు . శనివారం నుండి కిష్టంపేట ఊళ్ళో నుండి బస్సు నడుస్తుంది అని స్థానికులకు కార్యదర్శి ఒక ప్రకటన లో తెలిపారు . ఈ సందర్బంగా నాయకులు, గ్రామస్తులు పర్శరాములు ను అభినందించారు . ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు . మాజీ సర్పంచులు కొమ్ము రమేష్. అంబిరి నరేష్ కల్పన . స్థానికులు కొమ్ము నారాయణ .పిట్టల రవీందర్ బాణాల లచ్చి రెడ్డి . మ్యాదరి లచ్చయ్య.భూమాండ్ల కొమురయ్య.నాగుల రవి . బండ మల్లేశం .పోతుగంటి రఘుపతి.పోతుగంటి రంజిత్.వుగిలే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భీమా నగదు అందజేత



**శంకరపట్నం,సెప్టెంబర్ 21 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ఇటీవల మరణించిన పలు కుటుంబాలకు పురుషుల పొదుపు సంఘం సభ్యులు భీమా నగదును అందజేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన పురుషుల పొదుపు సంఘం సభ్యులు ఇటీవల మరణించిన సంఘ సభ్యులు అడితం ఐలుకొమురు,కారంపురి శంకర్, గుండేటి వెంకటస్వామి,ల కుటుంబ సభ్యులకు శనివారం పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు వంగల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్లైయిమ్-1 మరియు క్లైమ్-2 ల మొత్తం నగదును శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గండికోట రవి,గుండేటి సమ్మయ్య,ఎన్,నాగరాజు,చింతిరెడ్డి జీవన్ రెడ్డి, కాటం రత్నాకర్ రెడ్డి,పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న ఐఐటీ విద్యార్థిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్22,(మనవార్త)**
హైదరాబాద్ ఎస్సార్ నగర్లోని పీజీ హాస్టల్లో ఉంటూ గంజాయి అమ్మకాలు చేస్తున్న ఐఐటీ విద్యార్థి పవన్ తో పాటు ఐటీ ఉద్యోగిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు. మణికొండ కూకట్పల్లి ఎస్ఆర్ నగర్ ప్రాంతాల్లో ఎక్సైజ్ పోలీసుల సోదాలు. మణికొండలో ఐటీ ఉద్యోగి లోకేష్ ఇంట్లో 1.75 కిలోల గంజాయి స్వాధీనం, అతనికి గంజాయి అమ్మిన శ్రీకాంత్ అనే వ్యక్తిని కూకట్పల్లిలో పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు. కిలో గంజాయిని 20 వేలకు అమ్ముతున్న నిందితులు. వీరి వద్ద గంజాయి కొనుగోలు చేసిన 22 మందిని గుర్తించి 22 మంది పైన కేసులు నమోదు చేసి విచారిస్తున్న ఎక్సైజ్ పోలీసులు.

## మద్యం సేవించి వాహనాల నడపొద్దు



**శంకరపట్నం,సెప్టెంబర్ 21 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
మద్యం సేవించి వాహనాల నడపొద్దని ఏఎస్ఐ సుధాకర్ అన్నారు.శంకరపట్నం మండలం మక్త రోడ్డులో శనివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట తెచ్చుకోవాలని,ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు ప్రసాద వ్యవహారంపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు



**-వేములవాడ విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు**

**వేములవాడ సెప్టెంబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
కలియుగ వైకుంఠంగా పిలువబడే తిరుమల క్షేత్రం అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అనంతరం ఎంతో పవిత్రంగా భావించే లడ్డు ప్రసాద తయారీలో జంతువుల కొవ్వు మరియు ఇతర పదార్థాల వినియోగించినట్లు ల్యాబ్ టెస్ట్ ద్వారా బహిర్గతం కావడం ఆ స్వామి వారిని దర్శించుకునే కోట్లాది హిందువుల మనోభావాలను, హక్కులను అప్పటి పాలకమండలి పూర్తిగా దెబ్బతీయడం గా భావిస్తూ అటువంటి నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టు సంస్థపై ,అప్పటి పాలకమండలి మరియు, చైర్మన్ పై పూర్తి విచారణ గైకొని కోట్లాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల విశ్వాసాలను, హక్కులను కాపాడాలని విశ్వ హిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇట్టి ఫిర్యాదును తెలంగాణ మానవ కమిషన్ స్వీకరించిందని ఒక ప్రకటనలు తెలిపారు.

## బాచుపల్లి గ్రామ మహాలక్ష్మి పథక లబ్దిదారులకు పత్రాం అందజేత




**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,21,(మన వార్త)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 6 గారెంటీలల్లో భాగంగా 500 కి ఎల్పిజి సిలిండర్ మహాలక్ష్మి పథకం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వ సరఫరా చౌక ధరల దుకాణములో మహాలక్ష్మి పథక లబ్దిదారులకు 500రూ.ల ఎల్పిజి పత్రాన్ని అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం తాను మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి కి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, పౌరసరఫరా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు,రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పేదల కోసం మరిన్ని పథకాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తుందని అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శంకర్, అశోక్, యాదయ్య, జితేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి




**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**
మునిసిపల్ సిబ్బంది సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ చదువుకోట మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 25వేలు చెల్లించాలని, కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, వివిధ విభాగాలలో పనిచేస్తున్న వారి చదువులు నైపుణ్యాలు గుర్తించి పదోన్నతులు కల్పించాలని, ప్రమాదాలలో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని, ప్రమాదాలు అనారోగ్యాలకు గురైన కార్మికులకు ఈఎస్ఐ ద్వారా మెరుగైన వైద్యం అందించడానికి ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని, మున్సిపల్ కార్మికుల పిఎఫ్, ఈ ఎఫ్ డబ్బులను కార్మికుల ఖాతాలలో జమ చేయాలని, 60 సంవత్సరాల పైబడిన,అనారోగ్యాలకు గురై మరణించిన కార్మికుల స్థానాలలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలి, నాలుగు లేబర్ కొడ్డులను రద్దు చేయాలి, మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి డబుల్ బెడ్రూమ్ ఇల్లు, ఇల్ల స్థలాలు కేటాయించాలని, పలు సమస్యలు పరిష్కార డిమాండ్లను వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు, సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఏర్పాటుకు తుది శ్వాస వరకు పోరాడిన మహానీయుడు కొండ లక్ష్మణ్ బాపూజీ....



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 21 మన వార్త ప్రతినిధి అంతోని:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప మహనీయుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గణేష్ నేత చిట్టిమిల్ల,జిల్లా మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక అమర్ నేత అన్నారు.శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించి అనంతరం, ఆయన స్మారకార్థం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జవహర్ నగర్ ఆదర్శ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్దులకు పళు ్ళ, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ గుండ్రాతి లక్ష్మి కృష్ణ గౌడ్ , మాజీ వార్డు సభ్యులు ప్రసాద్ గౌడ్ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షులు చిట్టిమిల్ల, గణేష్ నేత ప్రధాన కార్యదర్శి ఎర్ర మాద హరినారాయణ , జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రవల్లిక అమర్ నేత కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలను,త్యాగాలను గుర్తించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహించి బాపూజీ పట్ల వారికి ఉన్న చిత్త శుద్ధిని నిరూపించుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బాపూజీ జయంతి తో పాటు వర్ధంతిని ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తు, బాపూజీ ఆశయ సాధన దిశగా సాగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోనకుర్తి శ్రీనివాస్ నేత , జిల్లా కార్యదర్శి కటకం శ్రీనివాస్ నేత, జిల్లా సంయుక్త కార్యదర్శి బోనకుర్తి శ్రీనివాస్ నేత, ముఖ్య సలహాదారులు బొమ్మ అమరేందర్ నేత, విజయ కుమార్ స్వామినేత, ప్రసాద్, యాపురం గణేష్ నేత ,ప్రశాంత్ నేత, చక్రపాణి నేత తదితరులు పాల్గొన్నారు.

## చదువు తో పాటు ఆటల్లో రాణించాలి



**వీర్నపల్లి, సెప్టెంబర్ 21, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వీర్నపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, సామాగ్రి, స్కూల్ ఆవరణ పరిశీలించారు. అలాగే మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో భోజనం గది, కిచెన్, ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఈ రోజు మెనూలో ఏ ఆహార పదార్థాలు పెట్టారో అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ బిల్డింగ్ పైకి ఎక్కి చూశారు. బిల్డింగ్ పైకి ఎక్కి ద్వారానికి తాళం వేయాలని, అవసరం ఉన్న చోట గ్రిల్స్ పెట్టించాలని, విద్యాలయం ఆవరణ, వీధిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు.వీర్నపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించి, వారితో సరదా గా కాసేపు వాలి బాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆటలు దేహదారుడ్యానికి, మనోవికాసానికి దోహదం చేస్తాయని వివరించారు.ఇక్కడ డీఈవో రమేష్ కుమార్, జిసిడిఓ పద్మజ, తహసిల్దార్ మారుతి రెడ్డి ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 21 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

అన్ని శాఖల సమన్వయం తో జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని శనివారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్. జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కలెక్టర్ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు మీడియా, సోషల్ మీడియాతోపాటు డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనహాకోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పని చేయాలని తెలిపారు. ప్రతి స్కూల్ ,కాలేజీలలో మత్తు పదార్థాల నిర్ములనకు కమిటీలను కొనసాగిస్తూ, విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకుహా వ్యాసరచన, డిబేట్, పోటీలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో హావేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, డీపీఓ అఫ్జల్ బేగం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**

ఇంటింటా పోషణ సంబరాల కార్యక్రమాలలో భాగంగా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హుజురాబాద్ ఐసిడిఎస్ సి డి పి ఓ సుగుణ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలతో పాటు చంటి పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యసత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుగుణ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం తో పాటు తగు జాగ్రత్తలను సూచించారు. అదేవిధంగా జమ్మికుంట ఎంపీడీవో భీమేష్, వావిలాల హెల్త్ సూపర్వైజర్ మోహన్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్త ప్రశాంతి లు మాట్లాడుతూ అంగన్వాడి లు ఇచ్చే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సివైద్యులు బిందు ,అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, పాఠశాల ప్రిన్సిపల్ సమ్మయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత..



**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్ అధికారి హెల్త్ అసిస్టెంట్ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం మీరు మరియు మీ కుటుంబ సభ్యులతో, మీ ఇంటి పక్కల వారితో కలిసి ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా వుంటేనే అనారోగ్యాల గురికాకుండా వుంటారని తెలిపారు. అనంతరం స్వచ్ఛత పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్,వార్డు ఆఫీసర్లు రాజు,శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో వ్యవసాయ నూతన కమిటి నియామకం



**గంభీరావుపేట సెప్టెంబర్ 21 మన వార్త ప్రతిని**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెరకు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అద్వార్యంలొ గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా కొమిరిశెట్టి విజయ తిరుపతి(గొరంటాల), వైస్ చైర్మన్ గా పాతూరి అంజిరెడ్డి(మల్లారెడ్డి పెట) గారికి పదవులు దక్కాయి, అలాగే వ్యవసాయ కమిటీ మెంబర్లుగా కొత్తపెల్లి బాల్ రెడ్డి, కల్వకుంట్ల లక్ష్మణరావు, ఎల్లరాజం, ఎడబోయిన ప్రభాకర్, కోటలింగం ,భూక్య విటల్, జంగంపల్లి గంగరాజు గౌడ్, బోండ్ల సత్తయ్య, గెరుగంటి రాజనర్సు, యుండి అజాం, ఉప్పల కృష్ణమూర్తి, వంగ రాజారాం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దొమ్మాటి నరసయ్య, గారిని నియామకం చేయడం జరిగింది,ఇట్టి నియామకానికి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ , రోడ్ భవనాల శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఐటీ శాఖ మంత్రి వర్యులు గుగ్గిల్లా శ్రీధర్ బాబు , రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ గారు, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి , రాష్ట్ర బిసి అదికార ప్రతినిధి పర్శహాన్మండ్లు , జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి సహకరించిన ప్రతి ఒక్కరికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యుండి హమీద్ పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్ మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి గారు పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇ సందర్భంగా పదవి పొందిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోళ్ళు పకడ్బందీగా నిర్వహించాలి...



**రాజన్నసిరిసిల్ల, సెప్టెంబర్ 21, ( మనవార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వరి ధాన్యం కొనుగోళ్ళు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(2024-25) ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో అదనపు కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.హా కొనుగోలు కేంద్రాల్లో సకల వసతులు కల్పించాలని, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళు చేయాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైన గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంహా గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320,హా కామన్ రకానికి రూ. 2300 నిర్ణయించిదని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లా లో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వెల్లడించారు. ధాన్యాన్ని సేకరించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 202,హా ఐకేపీ ఆధ్వర్యంలో 44, వివిధ శాఖల ఆధ్వర్యంలో 12 కేంద్రాలు, మొత్తం 258 ప్రారంభించనున్నట్లు తెలిపారు. అవసరం అయితే ఇంకా కేంద్రాలు ఎక్కువ ప్రారంభిస్తామని పేర్కొన్నారు, అందుబాటులో పరికరాలుజిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు 7777, తూకం వేసే యంత్రాలు 766, ప్యాడీ క్లీనర్లు 634, తేమ శాతం చూసే మెషిన్లు 603 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమీక్షలో డీసీఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా మేనేజర్ రజితహా డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, డీటీఓ లక్ష్మణ్,హా తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కీ పిర్యాదు చేసిన ఏబీవీపీ నాయకులు

**గంభీరావుపేట సెప్టెంబర్ 21 నవార్త త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రం, ఇంగ్లీష్ అధ్యాపకులు విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు, కొంతకాలంగా ఫోన్లలో అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ వారిని వేదిస్తున్నారు ఇద్దరిని వెంటనే సస్పెండ్ చేయాలి కేసులు నమోదు చేయాలనీ కలెక్టర్ ని కోరారు. కార్యక్రమం ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్ టౌన్ సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్ రుద్రవేణి ధనుష్ శివ మధు వినయ్ తదితరులు పాల్గొన్నారు

## గంభీరావుపేటలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



**గంభీరావుపేట సెప్టెంబర్ 21 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీమతి విజయలక్ష్మి మేడం గారి అధ్యక్షతన జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ పాక.ధర్మపురి ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ వారోత్సవాలలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు, కళాశాల ఆవరణం లోని, పిచ్చి మొక్కలను తొలగించారు, పారలతో గడ్డిని చెక్కారు, మురుగునీరు నిలవకుండా కాలువలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతున్న తరుణంలో మన యొక్క కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పరిసరాల పరిరక్షణ, పరిసరాల శుభ్రత వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగిస్తామని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు చేత స్వచ్ఛత ఈ సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమానికి %×ూాజ% కోఆర్డినేటర్ డాక్టర్ ఆంజనేయులు టి ఎస్ కే సి కన్వీనర్ డాక్టర్.శ్రావణ్ కుమార్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ శ్రీమతి వి వాణి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, తదితర అధ్యాపకులు అధ్యాప కేతర బృందం %చీూ% వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.


## బాలుర పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్..




**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణం లో బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టైలు, బెల్టులు ఐడి కార్డులు జమ్మికుంట ఎంఈఓ పంపిణీ చేశారు. ప్రభుత్వ విద్య శాఖ ఆదేశాల మేరకు ప్రతీ నెల మూడవ శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లింద్రుల సమావేశం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ప్రాథమిక బాలుర పాఠశాల ప్రిన్సిపల్ సరిత విద్యార్థులకు టైలు బెల్టులు ఐడి కార్డులు డొనేట్ చేశారు . ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు జమ్మికుంట ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ప్రిన్సిపల్ సరిత ను ఎంఈఓ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బాలుర హై స్కూల్ ప్రిన్సిపల్ సదానందం పాల్గొన్నారు.

# వెలిగించు వెతలు తీర్చు..



**-వంతెనపై వెలగని విద్యుత్ దీపాలు.**
**-అందాకారంలో ప్రధాన రహదారి.**
**-ప్రజలు ఇబ్బందులు.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**

ప్రజా ప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. జమ్మికుంట పట్టణం బస్టాండ్ నుండి హుజురాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మించిన రైల్వే వంతెన పై విద్యుత్ దీపాలు వెలగడం లేదు. వెలగని విద్యుత్ దీపాలతో వంతెన పై చీకటిమయమైంది. రాత్రి ప్రయాణం చేసే వాహనదారులు భయపడుతున్నారు. దీనికి తోడు వంతెనపై అడుగడుగునా గుతలు ఏర్పడ్డాయి. వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల నుండి వాహనాలు వెళ్లడంతో వహనదారులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి వంతెన పై వెలగని విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయాలని అధికారులను వాహనదారులు, ప్రజలు, కోరుతున్నారు. అదేవిధంగా వంతెనపై ఏర్పడిన గుంతలను పూచివేయాలని కోరుతున్నారు.